## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ : 28.09.2017.**

# <u>కిడ్నాప్ చేసిన నిందితులను గంటల వ్యవధిలో అరెస్ట్ చేసి, కిడ్నాపర్ల చెర నుండి బాధితులను క్షేమంగా రక్షించిన అజిత్ సింగ్‌నగర్ పోలీసులు</u>

ఒక వ్యక్తిని కిడ్నాప్ చేద్దామనుకుని అతనితో పాటు ప్రక్కనున్న అతని స్నేహితుడిని కూడా కిడ్నాప్ చేసిన నిందితులను గంటల వ్యవధిలో గుర్తించిన అజిత్ సింగ్‌నగర్ పోలీసులు వారిని అరెస్ట్ చేసి, కిడ్నాప్‌కు గురైన ఇద్దరు వ్యక్తులను క్షేమంగా తీసుకురావడం జరిగింది.

**<u>ఈ కేసులో అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :</u>**

**1) ప్రధాన నిందితుడు గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు చెందిన శిరమ కళ్యాణ్‌బాబు**
**2) శిరమ నాగశ్రీను (కళ్యాణ్‌బాబు సోదరుడు)**
**3) సూర్యదేవర నరసింహారావు (కళ్యాణ్‌బాబు బాబాయి)**
**4) మార్గాపురంకు చెందిన రాచకొండ ప్రసాద్‌రాజు (కళ్యాణ్‌బాబు స్నేహితుడు)**
**5) నెక్కల రాజశేఖర్ (కళ్యాణ్‌బాబు స్నేహితుడు)**
**6) గడతోటి నాగమలేశ్వరరావు (కారు డ్రైవర్)**

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై నార్త్‌జోన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు గారి ఆధ్వర్యంలో సింగ్‌నగర్ ఇన్‌ఛార్జ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం.సత్యనారాయణ పోలీసు సిబ్బందితో కలసి గాలింపు చర్యలు చేపట్టి కిడ్నాప్ జరిగిన 5 గంటల స్వల్ప వ్యవధిలోనే నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది.

జరిగిన సంఘటనకు సంబంధించి ది.27.9.17న కొందరు ప్రజలు డయల్ 100కు కాల్ చేసి అజిత్ సింగ్‌నగర్‌లోని ఆంధ్రప్రభ కాలనీ వద్ద ఇద్దరు వ్యక్తులను కారులో వచ్చిన గుర్తు తెలియని కొంత మంది వ్యక్తులను బలవంతంగా కారులో ఎక్కించుకుని కిడ్నాప్ చేసినట్లు సమాచారం ఇవ్వడంతో వెంటనే నగరంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులను సిబ్బందిని అప్రమత్తం చేసి, తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈలోగా అజిత్ సింగ్‌నగర్ పోలీసులు సంఘటన జరిగిన ప్రదేశానికి చేరుకుని చుట్టు ప్రక్కల వారిని విచారించి కొంతమేరకు సమాచారం సేకరించడం జరిగింది. సంఘటన జరిగిన ప్రదేశంలో పడి ఉన్న బాధితుల మోటారు బైక్ నంబరు ఆధారంగా బాధితుడి చిరునామా తెలుసుకుని అక్కడికి వెళ్ళి విచారించగా కుటుంబ సభ్యులను నుండి పెద్దగా వివరాలు లభించలేదు. ఈ క్రమంలో డయల్ 100కు ఒక వ్యక్తి ఫోన్ చేసి కిడ్నాప్‌కు ఉపయోగించిన ఇన్నోవా కారు నెంబరు చెప్పడంతో, సంబంధిత కారు నంబరు ఆధారంగా వచ్చిన చిరునామాకు వెళ్ళి విచారించగా సంబంధిత కారును ప్రస్తుతం గుంటూరు జిల్లా చిలకలూరిపేటలోని ఒక ట్రావెల్స్‌లో వినియోగిస్తున్నట్లు వెల్లడైంది. అనంతరం కారు ట్రెవెల్స్‌కు చేరుకున్న పోలీసు బృందం కిడ్నాప్‌కు ఉపయోగించిన కారు డ్రైవర్‌ను అదుపులోకి విచారించగా చిలకలూరిపేటలోని పొల్లాలోకి కారును తీసుకుని వెళ్ళినట్లు తెలియజేశారు. అతనిచ్చిన సమాచారం ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. ఆ సమయంలో వర్షం పడటంతో నిందితులు ఉపయోగించిన రెండు కారు టైరు గుర్తుల ఆధారంగా కిడ్నాపర్లు ఉన్న ప్రదేశానికి పోలీసు బృందం చేసుకోవడంతో అప్పటికే కిడ్నాప్ చేసిన ఇద్దరు బాధితులను కిడ్నాపర్లు బాగా కొట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో అక్కడ పోలీసు బృందం చాకచక్యంగా వ్యవహరించి ఆరుగురు నిందితులను పట్టుకుని, బాధితులను క్షేమంగా నగరానికి తీసుకురావడం జరిగింది. ఈ కిడ్నాప్ కేసులో ప్రధాన నిందితుడైన గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు చెందిన శిరమ కళ్యాణబాబు తండ్రి అయిన నరసింహరావు అనే వ్యక్తి సుమారు సంవత్సరంన్నర క్రితం రైస్‌పుల్లింగ్ వస్తువు మరియు లోహ విగ్రహం కొనుగోలు నిమిత్తం బెంగుళూరులో ఉన్న ఒక వ్యక్తికి రూ.65 లక్షల నగదు ఇవ్వడం జరిగింది. అలాగే నరసింహరావుకు పరిచయం ఉన్న విజయవాడ అరండల్‌పేటకు చెందిన కరీం సయ్యద్ బాజీ అనే వ్యక్తి కూడా రైస్‌పుల్లింగ్ యంత్రం మరియు లోహ విగ్రహం కోసం అదే వ్యక్తికి కొంత నగదు ముట్టజెప్పగా ఆ వ్యక్తి నరసింహారావు మరియు కరీం సయ్యద్ బాజీలను మోసగించి ఆచూకీ తెలియకుండా పారిపోవడం జరిగింది. ఈ క్రమంలో కొంత కాలం క్రితం నరసింహారావు చనిపోవడం జరిగింది.

*(మిగతా 2వ పేజీలో ...)*

అనంతరం కళ్యాణ్‌బాబు తన తండ్రి ఇచ్చిన డబ్బును కరీం సయ్యద్ బాజీనే కాజేశాడనే అనుమానంతో పలు మార్లు అతన్ని డబ్బు ఇవ్వాల్సిందిగా హెచ్చరించాడు. కాని తనకు ఏమి తెలియదని, తాను కూడా బెంగుళూరులోని వ్యక్తికి కొంత డబ్బు ముట్ట జెప్పి మోసపోయినట్లు కళ్యాణ్‌బాబుకు చెప్పిన వినిపించుకోలేదు.

ఈ క్రమంలో కరీం సయ్యద్ బాజీని ఎలాగైనా కిడ్నాప్ చేయడం ద్వారా డబ్బు వసూలు చేయాలని నిర్ణయించుకున్న కళ్యాణ్‌బాబు అప్పటి నుండి సయ్యద్ బాషా కోసం వెతుకుతున్నాడు. ఈ క్రమంలో ఆంధ్రప్రభ కాలనీలో వైన్ షాపులో కరీం సయ్యద్ బాజీ మద్యం సేవిస్తున్నట్లు తన స్నేహిడైన బాలకృష్ణ అనే వ్యక్తి ద్వారా సమాచారం తెలుసుకున్న కళ్యాణ్‌బాబు కిడ్నాప్ చేయడానికి అదే అదనుగా భావించాడు. అనంతరం తన సోదరుడు నాగశ్రీను, తన బాబాయి అయిన సూర్యదేవర నరసింహారావులకు విషయం తెలియజేసి సహాయం కోరాడు.

ఈ నేపథ్యంలో చిలకలూరిపేట వద్ద ఒక కార్‌ట్రావెల్స్‌లో ఇన్నోవా కారును (నెం. ఏపి 07 బియు 5589) కిరాయికి మాట్లాడుకున్న కళ్యాణ్‌బాబు తన సోదరుడు మరియు బాబాయిలతో కలసి ఇన్నోవా కారులో బయలు దేరారు. మార్గ మధ్యలో కారు డ్రైవర్‌కు కూడా విషయం తెలియజేసి సహకరించమని కోరగా ఇందుకు కారు డ్రైవర్ గదతోటి నాగమల్లేశ్వరరావు అంగీకరించాడు. ది.27.9.17న రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో కారులో విజయవాడ చేరుకుని తన స్నేహితుడు బాలకృష్ణను కూడా కలుపుకుని, కరీం సయ్యద్ బాజీ మద్యం సేవిస్తున్న వైన్ షాపుకు కొంత దూరంలో కారును నిలిపి కరీం సయ్యద్ బాజీ రాకకోసం ఎదురు చేశారు. మద్యం షాపు నుండి బయటకు వచ్చిన కరీం సయ్యద్ బాజీ తన స్నేహితుడైన షేక్ మస్తాన్‌ను మోటారు బైక్‌పై వెళుతుండగా వెనుకనుండి కారులో అనుసరించిన కళ్యాణ్‌బాబు మోటారు బైక్‌ను ఆపి మిగతా నిందితులతో కలసి కరీం సయ్యద్ బాజీతో పాటు అతని స్నేహితుడు మస్తాన్‌ను కూడా కొట్టుకుంటూ ఇన్నోవా కారులో ఎక్కించుకుని కిడ్నాప్ చేశారు. అనంతరం బాధితులను కారులో చిలకలూరిపేటలోని ఒక నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళ్ళాడు. అక్కడకు తన స్నేహితులైన రాచకొండ ప్రసాద్ రాజు, నక్కల రాజశేఖర్ మరియు రావుల దిలీప్ కుమార్‌లకు కళ్యాణ్ బాబు పిలిపించగా వారు రెండు కార్లలో అక్కడికి చేరుకున్నారు. అనంతరం అందరూ కలసి కరీం సయ్యద్ బాజీని మరియు మస్తాన్‌ను తీవ్రంగా కొట్టి, బెధిరించి కరీం సయ్యద్ బాజీ చేతికి ఉన్న రెండు బంగారు ఉంగరాలు తీసుకున్నారు.

కిడ్నాప్ విషయం తెలుసుకున్న సింగ్‌నగర్ పోలీసులు వేగంగా దర్యాప్తు చేపట్టి కిడ్నాప్‌కు ఉపయోగించిన కారు నంబరు ఆధారంగా డ్రైవర్‌ను గుర్తించి అతని ద్వారా కిడ్నాప్ ప్రదేశానికి వెళ్ళి ఆరుగురు నిందితులు ది.28.9.17న తెల్లవారు జామున సుమారు 3 గంటల సమయంలో **1) ప్రధాన సూత్రధారి శిరమ కళ్యాణ్‌బాబు, 2) ఇతని సోదరుడు శిరమ నాగశ్రీను, 3) ఇతని బాబాయి అయిన సూర్యదేవర నరసింహారావు, 4) ఇతని స్నేహితులైన రాచకొండ ప్రసాద్‌రాజు, 5) నెక్కల రాజశేఖర్ మరియు కారు డ్రైవర్ 6) గదతోటి నాగమలేశ్వరరావులను** చిలకలూరిపేటలో అరెస్ట్ చేసి, బాధితులను క్షేమంగా రక్షించడం జరిగింది. అలాగే నిందితులు నేరాలకు ఉపయోగించిన మూడు కార్లను (వెర్న కారు ఏపి 07 బియు 8124, రెడ్జి కారు నెం.ఏపి 33డి 0288 మరియు ఇన్నోవా ఏపి 07 బియు 5589) కూడా స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసులో పరారీలో ఉన్న బాలకృష్ణ మరియు రావుల దిలీప్‌కుమార్‌లను అరెస్ట్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు అజిత్‌సింగ్ నగర్ ఇన్‌ఛార్జ్ ఇన్‌స్పెక్టర్, నార్త్‌జోన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు మరియు పోలీసు సిబ్బందిని ప్రశంసించడం జరిగింది.

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఏదైనా సంఘటన జరిగిన వెంటనే స్పందిస్తూ పోలీస్ సిబ్బంది మరియు అధికారులను అప్రమత్తం చేయడం, ముఖ్యమైన ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టడం ద్వారా నిందితులను త్వరిత గతిన గుర్తించి అరెస్ట్ చేయడం జరుగుతుంది. ఈ మధ్య కాలంలో మురళీఫార్చున్ సమీపంలో ఒక యువతిని కిడ్నాప్ చేసి తీసుకువెళుతున్నట్లు వచ్చిన సమాచారంతో క్షణాల వ్యవధిలో కారును గుర్తించడం జరిగింది. అయితే అతిగా మద్యం సేవించడం వలన ఆ యువతి బంధువులే కారులో తీసుకెళ్ళినట్లు వెల్లడైంది.

కావున ప్రజలను పోలీసు శాఖకు మరింత తోడ్పాటు నందించి సేవలు పొందగలరని కోరుతున్నాము.

--xx--